RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల



2లో

## కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :233 | శనివారం 03 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



"ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శుక్రవారం ఆయన సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు."

# ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చ.అడుగులకు మించొద్దు

**గత నెలలో నిర్వహించిన 4 మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31లోగా పరిష్కరించాలన్నారు. పెండింగులో పెడితే..**

**హైదరాబాద్: ,మనసాక్షి:** ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శుక్రవారం ఆయన సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ పథకంలో ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు.. ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి ఆమోదం తీసుకోవాలని స్పష్టంచేశారు. ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంత పేదలకు కనీసం 500 ఇందిరమ్మ ఇళ్లను

మిగతా 2లో





2లో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

**బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు**

గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం.. రాహుల్ గాంధీ కృషి ఫలితమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## తారెత్తిస్తున్న ఎండలు



**బయటకు రావడానికే జంకు**

2లో

జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



## చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- 60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడి ప్రసంగం

**అమరావతి:,మనసాక్షి:** ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు.



2లో

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బిజెపితో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక



2లో



2లో

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

**8న ప్రారంభించనున్న సిఎం రేవంత్**



**రెండో రోజు తగ్గిన బంగారం, వెండి ధరలు..ఇంకా**

## తగ్గుతాయా..

బంగారం, వెండి ప్రియులకు మళ్లీ శుభవార్త వచ్చేసింది. వరుసగా రెండో రోజు ఈ విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈరోజు కొనుగోలు చేయాలనుకున్న వారికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పవచ్చు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

**యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు**

**2నెలలకు సరకులు సిద్ధం చేసుకోవాలని ఆదేశం**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపా లంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు- చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు- ఉల్‌హక్



తెలిపారు.స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు-, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

హైదరాబాద్: ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ పక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు

వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

హైదరాబాద్: కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు- తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

# ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చ.అడుగులకు మించొద్దు

కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఎంపికైనవారు అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నా రద్దు చేస్తామని స్పష్టంచేశారు.

భూభారతి కార్యక్రమానికి సంబంధించి గత నెలలో 4 మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20 వరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. గత నెలలో నిర్వహించిన 4 మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31లోగా పరిష్కరించాలన్నారు. పెండింగులో పెడితే.. దరఖాస్తుదారుకు లిఖిత పూర్వకంగా కారణాలు తెలిపి తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎసైన్డ్ భూములకు పట్టా లేనివారు, పట్టా ఉన్నా ఆ భూమిని సాగుచేయని వారి వివరాలను సేకరించాలని సూచించారు.

నీట్‌కు 190 పరీక్ష కేంద్రాలు

ఈ నెల 4న జరగనున్న నీట్ పరీక్షకు రాష్ట్రం నుంచి 72,572 మంది విద్యార్థులు హాజరవుతున్నారని... ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని మంత్రి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

సంగారెడ్డి: పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షియం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు

పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షియం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశీటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు



హైదరాబాద్,: హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

హైదరాబాద్:కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# చంబకూరులో ప్రముఖులకు స్వాగతం

**రామసముద్రం, మే02 మనసాక్షి :**



అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం చెంబకూరు లో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చాకలి విశ్వనాథ్ మహతి హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పాల్గొనడం జరిగింది.మరియు ప్రముఖ విద్యావేత్త సదుం రవీంద్రనాథ్, బెంగళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీనివాస్, ముఖ్య అతిథు లుగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, గజ్జల రెడ్డప్ప,మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్, రామసముద్రం మండలం సెక్రటరీ క్రాంతి బంగారం, టేకు పల్లి రమణ,బాబు చెంబకూరు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

తిరువనంతపురం: కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు.ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది.

## తారెత్తిస్తున్న ఎండలు బయటకు రావడానికే జంకు



నిజామాబాద్: జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం.

## స్వచ్ఛ గ్రామంగా తీర్చిద్దికోవాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,మే 02,మన సాక్షి :



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం, రామాంజపూర్ నుండి వేరుపడి బోటిగూడ ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించెందుకు ప్రారభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని,వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులకు, రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పయని, దీనికి పూర్తిగా సహాయ, సహకారం అందజేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు,వారిని శాలువా,పూల మాలలాతో సత్కారిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతి గా ఏర్పాటు చేసుకొనందుకు వారికి అభినందనలు తెలిపారు.అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని,చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా తీర్చిద్దికోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చేర్మెన్ రవి గౌడ్, వైస్ చేర్మెన్ ప్రభు సాగర్,మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్,ఎంపీడీఓ, ఎంపీవో,స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ, స్థానిక నాయకులు ఉన్నారు.

## విధుల్లో చేరిన వసతి గృహ సంక్షేమ అధికారులు



నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :

తెలంగాణపబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఇటీవల నూతనంగా నియమితు లైన జిల్లాలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ పరిధిలో గల ఎస్సి వసతిగృహల్లో ఖాళీగా ఉన్న ఆరు(6)వసతిగృహా లకు ఆరు మంది వసతి సంక్షేమ అధికారుల నియామకం అయినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కొత్తగా నియామకం అయిన సంక్షేమ వసతి గృహ అధికారులు జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.వారి నుద్దేశించి కలెక్టరు మాట్లాడుతూ విధులపట్ల అంకిత భావముతో సేవా తత్పరత, నిజాయితీ నిబద్ధత కలిగి ఉండి పేద విద్యార్థుల యొక్క అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.జిల్లాలో మొత్తము-13 వసతి గృహాలకు గాను(6) వసతి గృహాలలో ఖాళీలు ఉండగా ప్రభుత్వం వాటిని భర్తీ చేసిందన్నారు. వాటిలో రాజేశ్వరి. ఎస్సి గర్ల్స్ హాస్టల్ కోస్గి,సునీత ఎస్సి గర్ల్స్ హాస్టల్ మాగనూరు,బాబు ఎస్సి బాయ్స్ హాస్టల్ మక్తల్,సాయి రెడ్డి ఎస్సి బాయ్స్ హాస్టల్ ధన్వాడ, ఎండి. ఆఫ్రోజ్ ఎస్సి బాయ్స్ హాస్టల్ నారాయణపేట,ఎం. రాజ శేఖర్ రెడ్డి ఎస్సి ఆనంద నిలయం మక్తల్ లకు నియామకము చేయటం జరిగిందని షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి తెలిపారు.

## హజ్ యాత్ర విజయవంతం కావాలి



నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :

హజ్ యాత్ర ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని డిపిఆర్ఓ రషీద్ ఆకాంక్షించారు.శుక్రవారం హాజీ ఖాన్ పేట్ మసీద్ లో ఆ మసీదు కమిటీ వారు నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా కవి మౌలన, డి పి ఆర్ ఓ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ హాజరై యాత్రికులను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు ఏజాజ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సర్వరాజ్ అన్సారి, మత పెద్దలు ముజాహిద్ సిద్ధిఖీ, ఏజీపీ పీ. సతీశ్ గౌడ్, హజ్ యాత్రికులు అజీమ్ మడికి, తాహెర్ పాష చాంద్, అబ్దుల్ రెహమాన్ చాంద్, నిజాముద్దీన్ మసూద్, మోహిజ్ సుండికే పాల్గొన్నారు.

## హిందు ధర్మప్రాణదాత జగద్గురు ఆదిశంకరా చార్యులు



నారాయణపేట టౌన్,మే 02 మన సాక్షి :-

జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని శంకర సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి మహెూత్సవాలను శుక్రవారం పరిమళపురంలోని దేవ్ జి నివాసంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తికి మహా పంచామృతాభి షేకం, శ్రీ శారద భజన మండలి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక లలిత సహస్ర నామ పారాయాణం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అంతకుముందు ఆదిశంకరా చార్యుల ఉత్సవ మూర్తి శోభయాత్ర పల్లకి సేవా నిర్వహించారు. అనంతరం శక్తి పీఠం వ్యవస్థపకులు డాక్టర్ స్వామి శాంతనంద పురోహిత్ మాట్లాడుతు శంకరా చార్యుల విజయ గాథను వివరిస్తూ సనాతన దర్మం నేడు నిలబడటానికి మూలకారకుడు జగద్గురుఆదిశంకరులని కొనియాడారు. దేశంలో చతురామన్న యా పిఠాలను స్థాపించి ధర్మాన్ని రక్షించినధర్మ సంస్థపాణచార్యూలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి ధర్ దీక్షిత్, విద్యాధర్ దీక్షిత్, దీరజ్ దీక్షిత్, ఉట్కూర్ శివానంద్ పురోహిత్, ఉట్కూర్ విభావసు పురోహిత్, అర్చకులు వేణు గోపాల్ చార్యులు, పద్మావతి, రాజేశ్వరి మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## చెంబకూరులో పారిశుద్ధ్య పనులు

రామసముద్రం,మే 02,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం,చెంబకూరు గ్రామ పంచాయతీలోని ఎగువ హరిజనవాడలో శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ లో చెత్తాచెదారాన్ని దిబ్బగా తయారుచేసిన రోడ్డును పారిశుద్ధ్యపు కార్మికుల చేత శుభ్రం చేయించడం జరిగింది . అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డ్ ను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను సేకరించి చెత్తను తరలించి వేరు చేసే విధానాన్ని క్లుప్తంగా తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్,ఎంపీటీసీ క్రిష్ణప్ప కార్మికులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి




నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :

భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం( నేడు ) జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు జిల్లాకు చెందిన చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న సూచించారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలిసి తిప్పన్న మాట్లాడారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటాయని వివరించారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు,అశోక్, చామకూర నగేష్, ఉడ్మలగిద్ద అశోక్ తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభించిన ఎస్ఐ



అర్వపల్లి,మే 02,మన సాక్షి:

క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం స్పోర్ట్స్ కోట కింద ఉద్యోగాలు కేటాయిస్తుందని, తెలంగాణ ప్రభుత్వం ఆటలకు మంచి ప్రోత్సాహం కల్పిస్తున్నారని మండల ఎస్సై సిహెచ్ బాలకృష్ణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవిలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.బిగ్ హెల్ప్ ఫర్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో, జిల్లా యువజన క్రీడల సమాఖ్య సూర్యాపేట ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేసవిలో ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆ సంస్థ నిర్వాహకులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి మల్లేష్ ను అభినందించారు. పాఠశాల యజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులకు క్రీడాకారులు రుణపడి ఉంటారని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఈ ఆటకు మన గ్రామం నుండే తొలి మెట్టు ప్రారంభించాలని ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మేకల రాములు, బీడీలు మల్లేష్, యాదయ్య, విజయ్ కుమార్, సరిత, ఉపాధ్యాయులు, వీరన్న బిందులత, పోలీసులు శ్రీనివాస్, మహేష్ వర్మ, నాగయ్య, అన్వర్, యువ క్రీడాకారుడు ఈద కోటి ప్రసాద్ ముదిరాజ్,పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

రామసముద్రం,మే 02,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా కుటుంబ పోషణకు గ్రామ దేవత ఫోటోతో ఊరూరా తిరుగుతూ జీవనం సాగిస్తున్న ఓ అభాగ్యుడు కరెంట్ షాక్ తో మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రవికుమార్ వివరాల మేరకు కడప జిల్లా నందలూరు మండలం పాతూరు గ్రామానికి చెందిన చెన్నయ్య కుమారుడు సుబ్రమణ్యం 36 గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఫోటో పెట్టుకుని ఆటో లో ఊరూరా తిరుగుతూ డబ్బులు డబ్బులు సంపాదిస్తూ కుటుంబ పోషణ చేస్తుండేవాడు. ఈ క్రమంలో గురువారం రామసముద్రం మండలం కమ్మవారి పల్లి గ్రామానికి వచ్చాడు.రాత్రి 11 కె వి కరెంటు లైన్ నుండి తన ఆటోలోని బ్యాటరీకి కనెక్షన్ ఇచ్చుకోవాలని ప్రయత్నంలో ఎలక్ట్రికల్ షాక్ తగిలి చనిపోయాడు. భార్య సుహాసిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## నడిగూడెంలో మరో విద్యా కుసుమం

నడిగూడెం,మే 02,మన సాక్షి:



నడిగూడెంలో మరో విద్యా కుసుమ వెల్లువిరిచింది. నడిగూడెం గ్రామానికి చెందిన దేవరంగుల రాము,మీనా దంపతుల కుమార్తె దేవరంగుల సిరి ఇటీవల ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి,పాఠశాల టాపర్ గా నిలిచారు. దేవరంగుల సిరి మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాల / కళాశాలలో విద్యనిభ్యసించారు. సిరి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందినవారు అయినప్పటికీ, బాలికల చదువును ప్రోత్సహించేందుకు దూర ప్రాంతమైన భయపడకుండా చదివించినందుకు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులో టాపర్ గా నిలవడంతో సిరిని, ఆమే తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు. చదువులో రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామస్తుల ఆకాంక్షించారు

## పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :

తెలంగాణ ప్రభుత్వం, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళ సాంకేతిక శిక్షణ సంస్థలో 2025-26 సంవత్సరానికి గాను మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, అదనపు కలెక్టర్(లోకల్ బాడీ ) సంచిత్ గంగ్వార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రలను కోల్పోయిన అనాథ బాలికలు, తల్లి లేదా తండ్రిని కొల్పోయిన పాక్షిక అనాథ బాలికలు, ఇతర నిరాశ్రయ బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 240 సీట్లలో 70 శాతం సీట్లు వీరికి కేటాయిస్తామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతోపాటు, వసతి సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. దరఖాస్తు పారాలను మే నెల 15వ తేదీలోగా జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్ట,కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్న బాల రక్ష భవన్ నారాయణపేట యందు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఫోన్ నెంబర్ 9948827032 ను సంప్రదించాలని కోరారు.

## పది ఫలితాలలో మండల టాపర్ కు సన్మానం



నడిగూడెం,మే 02,మన సాక్షి:

చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించవచ్చునని నిరూపించిన షేక్.నజ్మిన్ ను నడిగూడెం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలో 543 మార్కులతో మండల టాపర్ గా నిలవడం పట్లహర్షం చేశారు.. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ విద్య ద్వారానే దేనినైనా సాధించవచ్చునని భవిష్యత్తులో ఉన్నత చదువులకు అండగా ఉంటామని అన్నారు. తమ వంతు ఆర్థిక సహాయంగా 5500 అందించారు. తమ కూతురు మండల టాపర్ గా నిలవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, మక్కా మసీద్ సదర్ ఎస్.కే.రియాజ్,ఉపాధ్యాయులుమీరాజిద్దీన్ ,ఇంతియాజ్,ముజఫర్ రెహమాన్, మరియు, రియాజ్, ఎండి రఫీ, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్య, రామానుజాచార్య జయంతి

సూర్యాపేట,మే 02,మన సాక్షి:



అద్వైత, విశిష్టాద్వైతాలను బోధించి సనాతన ధర్మాన్ని ఉద్ధరించిన అవతార పురుషులు జగద్గురు ఆదిశంకరాచార్యులు, భగవద్ రామానుజాచార్య జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న బాలల ఆధ్యాత్మిక శిక్షణా తరగతులలో భాగంగా ఈ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఆనంద శర్మలు ప్రసంగిస్తూ సనాతన ధర్మానికి విఘాతం కలుగుతూ , అంధ విశ్వాసాలు, అసమానతలు ప్రబలుతున్న వేళ సనాతన ధర్మాన్ని పరిరక్షించి సమాజంలో భక్తి ప్రపత్తులను పెంపొందించి, సమైక్యతను, సమరసతను చాటిన మహాపురుషులు ఆదిశంకరాచార్య, భగవద్ రామానుజాచార్యులు అని కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మురళీ ధరాచార్యులు విద్యార్థులందరికీ భగవద్గీత గ్రంథాలను కానుకలుగా అందించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్,పర్వతం శ్రీధర్ ,దేవులపల్లి ప్రశాంతి,భాను ప్రసాద్, ఉప్పలయ్య ,శ్రీరంగం రాము, విద్యార్థులు,తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ 2025 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ,మే 02 ,మన సాక్షి:**




ఈ నెల 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్ష పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పరీక్షకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 2087 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. 7 పరీక్ష కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు.

నీటి పరీక్ష రాసే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే చూసుకోవాలని కోరారు.నీట్ - 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు ఉదయం 11 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఉన్నప్పటికీ బయోమెట్రిక్ అటెండెన్స్,తనిఖీని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 11 కే చేరుకోవాలని, మధ్యాహ్నం1.30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలన్నింటిని తు.చ తప్పకుండా పాటించాలని, ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి ,అలాగే 4 ఐ 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలని తెలిపారు.గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్,ఆధార్ కార్డ్ లేదా కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని చెప్పారు. ముఖ్యంగా ఆభరణాలు, భారీ దుస్తులు,బూట్లు ధరించి పరీక్ష కేంద్రం లోకి రాకూడదని, పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని,అలాగే జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్, బ్లూటూత్ , వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్ ,పెన్ , స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు అనుమతించడం జరగదని తెలిపారు. పెన్ను కూడా పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుందన్నారు .

నీట్ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఇదివరకే జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సమావేశంలో విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామని , అలాగే సీసీటీవీల ఏర్పాటు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాల మూసివేత, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163వ సెక్షన్ విధింపు, తాగునీరు, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ పాకెట్ల ఏర్పాటు వంటి వాటిపై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు.ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఈ మీడియా సమావేశానికి హాజరయ్యారు.

# నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, మే 02, మన సాక్షి:**



ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు.నల్లగొండ జిల్లాలో మొత్తం 2087 మంది పరీక్షకు హాజరు కానున్నారని వీరికి జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# 9న బియన్ రెడ్డి వర్ధంతి సభ

**సూర్యాపేట,మే 02,మన సాక్షి:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు, శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1922 మార్చి 15న తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో జన్మించిన బి ఎన్ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ పోరాటం చేశారని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఆరుగురు అగ్ర నాయకుల్లో బీఎన్ ఒకరని ఉన్నారు. ఆరంభం నుండి చివరి వరకు ఆయుధాన్ని చేతబట్టి సాయిధ పోరాటం నడిపిన అలుపెరగని దిశాలి కామ్రేడ్ బి ఎన్ అని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు నక్క శ్రీనివాస్ ఏపూరి సోమన్న, మురపాక ఉగ్రయ్య ,లింగంపల్లి ఓంకార్, ఎల్ పంచాయతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగవత్ రామానుజాచార్యుల తిరు నక్షత్ర వేడుకలు



**సూర్యాపేట రూరల్,మే 02,మన సాక్షి:**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం శ్రీ భగవత్ రామానుజాచార్యుల స్వామి తిరు నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి విశేష పూజలు నిర్వహించారు.మహిళా భక్తులచే శ్రీ మహా లక్ష్మీ విగ్రహానికి కుంకుమార్చన చేయించి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్ ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు భక్తులు అంకం భిక్షం, ముడుంబై సారిక,గవ్వ విజయ లక్ష్మీ,అహల్య,సువర్ణ,దేవరశెట్టి అనిత,సునంద, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి




**కనగల్,మే 02,మన సాక్షి:**

బాల్యవివాహాలను అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సభ్యుడు బండారి రమేష్ అన్నారు. శుక్రవారం కనగల్ మండలంలోని ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద, నల్లగొండలోని రామాలయం గుడి నందు మత పెద్దలను కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ రమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాలలో మత పెద్దలు ఆంజనేయులు శర్మ, శివకుమార్ శర్మ, భగవాన్ శర్మ, పవన్ శర్మ, పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**రామసముద్రం,మే 02,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం హెచ్ చెర్లోపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్. ఎన్ .ఎస్ వెంకట లక్ష్మి నరసింహ రాజు (ఎ న్ . రమేష్ రాజు )ముఖ్య అతిధిగా విచ్చేసి, 9లక్షలు విలువ తో వాటర్ ప్లాంట్ ని ప్రారంభోత్సవం చేసారు.వీరు మాట్లాడుతూ ప్రతి గ్రామం లో ప్రజలకు నీటి సమస్యలతో బాధపడుతుంటారని వారు మోకాళ్ళ నొప్పులు, ఇతరతర జబ్బులు రాకుండా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు కావాలని వారికోసం గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా గ్రామాలు దత్తత తీసుకొని ఆరోగ్య రిత్య గాని నీటి సమస్యలు వీరి ద్వారా చేయడం అభినందనీయ మన్నారు. మా యొక్క ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగాలు గాని చదువు పరంగా గాని సహాయం చేస్తామన్నారు. రాయలసీమ ఇంచార్జ్ డాక్టర్ రవిరాజు, వీరి సహకారముతో వాటర్ ప్లాంట్ ని వితరణ చేయడమై నదని . అన్నమయ్య మరియు కడప జిల్లా ల ఇంచార్జ్, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు సభవేదికకు అధ్యక్షులు గా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా హెచ్ . చెర్లోపల్లి, తాళ్లపాక, మదనగోపాలపురం, ఒంటిమిట్ట రాచపల్లి, జ్యోతి కాలనీ దత్తత తీసుకున్న సందర్భంగా మెడికల్ క్యాంప్స్ నిర్వహించడం జరిగింది,ఆ యొక్క గ్రామం లో అనారోగ్యం ఉన్న వారి ని తిరుపతి హాస్పిటల్ కి పంపించి ఉచితంగా ట్రీట్మెంట్ చేయమైనది, ఇప్పటికీ కంటి ఆపరేషన్ 100మందికి ఉచితం గా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ తిరుపతి లో చేయించడమైనది ఈ కార్యక్రమం లో హోటల్ ఎస్ ఆర్ గ్రాండ్ మేనేజింగడైరెక్టర్ చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు,హెచ్ గ్లోబల్ ఫౌండేషన్ లైసన్ ఆఫీసర్స్ కోనేటిరవిరాజు, డి.శివరామరాజు, అంజన్ రాజు,ముందుండి కార్యక్రమం చేయించారు. గ్రామ సభ్యులు విశ్వనాధ్ రాజు, జయకృష్ణమ రాజు, సుబ్బరామరాజు, వెంకటయ్య నాయుడు, సురేష్ రాజు, శంకర్ రాజు, విజయరామరాజు, సుబ్బరాజు, లక్ష్మీదేవి, చంద్రరాజు, నరసింహారాజు, బంగారాజు, ఎస్ . రాంచంద్రరాజు,శ్యామల, అరుణ, ఇందిరమ్మ,వెంకటసుబ్బమ్మ, రుద్రనారాయణ రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారికి అల్పాహారం మజ్జిగ పంపిణీ చేశారు.

# గుర్రంపోడ్ తహశీల్దార్ గా శ్రీనివాస్ బాధ్యతలు

**గుర్రంపోడ్, మే 02, మన సాక్షి:**



గుర్రంపోడు మండలం తహశీల్దార్ పి. శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పని చేసిన జి.కిరణ్ కుమార్ ఫిబ్రవరిలో సస్పెండ్ కావడంతో అప్పటి నుంచి తహశీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇంచార్జీ తహశీల్దార్ గా డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్థానంలో నల్లగొండ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాస్ బదిలీ పై వచ్చారు.ఆయనకు మండల సర్వేయర్ రాంనర్సయ్య,ఆర్ఎస్ఐ హకీం,ఏఎస్ సాలయ్య, జూనియర్ అసిస్టెంట్లు సందీప్, వెంకటకృష్ణ, గోవర్ధన్, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్, రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు నరేష్, శివ మరియు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# చేపల వ్యాపారిని ఢీ కొట్టిన కారు.. వ్యక్తి మృతి..!

**కొండమల్లేపల్లి,మే 02,మన సాక్షి:**



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో శు క్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పీఏ పల్లి మండలం మేడారం గ్రామపంచాయతీ కి చెందిన చెనమోని సత్యం (55) తన ద్విచక్ర వాహనంపై చేపల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.. ఇదే క్రమంలో పని నిమిత్తం కొండమల్లేపల్లి కి వచ్చి తన ద్విచక్ర వాహనంపై సొంత గ్రామానికి వెళుతుండగా చిన్న అడిశర్లపల్లి గ్రామ సమీపంలోని సంజీవని ట్రస్ట్ సమీపంలో ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో చెన్నమోని సత్యం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య అంజమ్మ, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలి%శీ%చారు.. భార్య అంజమ్మ ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రామ్మూర్తి తెలిపారు

# కులగణన పై బిజెపి,ఓబిసి నేతల హర్షం



**నలగొండ,మే 02 ,మన సాక్షి:**

కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టడాని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి లు తెలిపారు.శుక్రవారం నల్గొండలోని గడియారం సెంటర్లో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలల వేసి, పీఎం నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 1931 సంవత్సరం తర్వాత ప్రతిష్టాత్మకంగా జనగణతో పాటు కులగణ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం చారిత్రాత్మకమైదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు, వీరెల్లి చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పిట్టల శ్రీనివాస్, ఏరుకొండ హరి, కనకయ్య, నాయకులు మిరియాల యాదగిరి, ఆవుల మధు ,ఆవుల కోటి, శేఖర్, చింత ముత్యాలరావు, పబ్బు నరేందర్, లగడపురం వెంకటేశ్వర్లు, నాగరాజు, పిన్నింటి నరేందర్ గడ్డం మహేష్, మేకల అనిల్, శాంతి స్వరూప్, కటకం శ్రీధర్, జగ్జీవన్, తార, పద్మ, శ్రీనివాస్ రెడ్డి,ఫకీర్ మోహన్ రెడ్డి , చంటి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో దుర్గలమ్మ



**రామసముద్రం,మే 02, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బిసి కాలనీ వద్ద వెలిసిన దుర్గలమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు అర్చనలు చేసి పలు రకాల పుష్పాలతో అమ్మ వారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మ వారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తడ్కల్ లో ఎండలో ఆరబెట్టిన మామిడి టంకర



**కంగ్టి, మే 02, మన సాక్షి :**

ఆమ్ చూర్ తయారీతో పల్లెల్లో కూలీలు ఉపాధి పొందుతున్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో పెద్ద ఎత్తున మామిడి టంకర ( ఆమ్ చూర్ ) తయారు చేస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో వ్యవసాయ పనులకు వెళ్లలేక నీడ పట్టున టంకర తయారుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. మహిళలు, పురుషులు, ఆమ్ చూర్ తయారు చేస్తారు. పగలంతా పురుషులు వివిధ ప్రాంతాల్లో రైతుల నుంచి మామిడి కాయలు కొనుగోలు చేసి తీసుకువస్తారు. మహిళలు చెట్ల నీడలో మామిడి కాయల పై పొరను తొలగించి ముక్కలుగా కోసి ఎండబెడతారు. ఇందుకు మహిళలకు వంద కాయలకు రూ.25 వరకు చెల్లిస్తారు. రోజుకు ఒక కుటుంబం సుమారు 3 వేల నుంచి 4 వేల వరకు టంకర తయారు చేస్తారు. ఎండిన అమ్ చూర్ ను నిజామాబాద్ మార్కెట్లో విక్రయిస్తారు. క్వింటాలుకు రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకు ధర వస్తుందని వ్యాపారస్తులు చెప్పారు. వేసవిలో రెండు నెలలు చేతినిండా పని ఉంటుందని కూలీలు తెలిపారు.

# అర్హతలు లేకుండా వైద్యం...ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట,మే 02,మన సాక్షి:**




అనుమతులు, అర్హతలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్,ఆపిల్ స్కాన్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం జరిపిన ఆకస్మిక తనిఖీలలో గత కొన్ని సంవత్సరాల నుండి అర్హతలు లేకున్నా కుడా ఆపిల్ స్కానింగ్ సెంటర్ పేరు తో రేడియాలాజిస్ట్ ఎండీ గా చాలామాని అవుతు, నిబంధనలకు విరుద్ధంగా ఆపిల్ స్కానింగ్ సెంటర్ నడుపుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన విషయం బయట పడినప్పటికి ఈరోజు వరకు జిల్లా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపొవడం అనేక అనుమానలు కలుగుతున్నాయన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్ లో డాక్టర్ సందీప్ సైతం ఎండి డాక్టర్ గా అర్హత లేకున్నా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు హాస్పిటల్ నిర్వహిస్తున్నారని, ఈ రెండు సంఘటన లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీ లో బయట పడి, సుమారు వారం రోజులు గడుస్తున్నా నేటి వరకు జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోకపోవడం సరి అయిన్ది కాదు అని అన్నారు.వెంటనే ఆపిల్ స్కాన్ సెంటర్ నిర్వాహకుల పై, శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక జిల్లా కేంద్రంలో అర్హతలు లేకున్నా, అనుమతులు లేకున్నా ప్రజల జీవితాలతో ఆటలాడుతూ, ప్రజల జీవితాలతో ఇన్ని రోజులు వ్యాపారం చేస్తున్న నిర్లక్ష్యగా విధులు నిర్వర్తించిన జిల్లా వైద్యాధికారి పై విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు ధరవాత్ వెంకటేష్ నాయక్ , తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిది ఏనిగా సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, గౌడ విద్యార్థి సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, చామకూరి మహేందర్, సిలోజు గౌతమ్,ఓర్స్ మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి



**మల్లాపూర్,మే 02,మన సాక్షి:**

మల్లాపూర్ మండల జూనియర్ కలశాల మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అసంతృప్తి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన గురుతరమైన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను మందలించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ ,కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలు




**వేములపల్లి,మే 02,మన సాక్షి:**

మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. తరగతుల వారీగా ఎంపీసీలో 40 సీట్లు, బైపిసి లో 40 సీట్లు. సిఈసిలో 49 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లు ప్రవేశానికి దరఖాస్తు ఈ నెల 5 నుండి 20 వరకు ఆన్లైన్ లో వెబ్ సైట్ Online link for applying :http://183.82.97.97/mstg చేసుకోవాల్సిందిగా ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫామ్, భోజన సదుపాయం కల్పిస్తామని విద్యార్థులు సంబంధిత పత్రాలతో అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.

# మారేమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,మే 02, మన సాక్షి:**



అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన గ్రామదేవత మారేమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయం ముఖ ద్వారం దగ్గర మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసిగ్రామ దేవత మారేమ్మ కు పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి కృపాకర భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి భజన కార్యక్రమం భక్తులు నిర్వహించారు.

# కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు అధికారులు




**ధర్మారం, మే,2: మన సాక్షి:**

ప్రభుత్వం జూనియర్ కాలేజ్ లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారులు, పరిశీలకులు కె. వసుంధరదేవి పెద్దపెల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి.ఐ.ఈ.ఓ) శ్రీమతి డి.కల్పన స్థానిక ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పెరుగుదల, ప్రస్తుతం జరగబోయే సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన బోర్డు రూపొందించిన 20 రోజుల కార్యచరణను తక్షణమే అమలు చేయవలసిందిగా అధ్యాపకులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలను విజయవంతంగా కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.గీతవాణి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో కచ్చితత్వం పాటించాలి



**మల్లాపూర్,మే 02, మన సాక్షి:**

మల్లాపూర్ మండల కేంద్రంలోని ధాన్యం తూకంలో కచ్చితత్వం పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు గుండంపల్లి గ్రామంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పతతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి స్థానిక రైతులుకు వర్షానికి ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుండ్ర శ్రీనివాసరెడ్డి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఆమనగల్లు,మే 02,మన సాక్షి:**

పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేఎస్ఆర్ సేవాదల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా జిల్లా అధ్యక్షుడు విజయ్ రాథోడ్లు తెలిపారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని గుర్రం గుట్ట కాలనీకి చెందిన పల్లె సత్యం కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఇరవై నాలుగు వేల రూపాయల చెక్కును స్థానిక నాయకులతో కలిసి లబ్ధి దారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఎండి ఫరీద్,శ్రీను నాయక్, కొండల్ రెడ్డి,కొండల్, పరమేష్,మహేష్, లు, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కులగణన దేశానికే దిక్సూచి

**నారాయణపేట టౌన్,మే 02, మన సాక్షి :-**




తెలంగాణ చేసింది, దేశం అనుసరించేలా.. రాహుల్ గాంధీ దూరదృష్టి తో చేసిన ఆలోచన, ముఖ్యమంత్రి రేవంతన్న అమలు చేసి చూపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి కులగణన చేయుటలో చూపించిన చొరువ తో ఈరోజు రోల్ మోడల్ గా నిలిచేలా చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి మన పాలమూరు ముద్దుబిడ్డ రేవంతన్నను మనమందరం అభినందిస్తూ ఆశీర్వదించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరారు. శుక్రవారం పట్టణములోని వార్డ్ 16 నందు ఏర్పాటుచేసిన విస్తృత కార్యకర్తల సమావేశం నందు బండి వేణుగోపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడం ద్వారా సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో ఎవరెవరు వెనుకబాటుతనంలో ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుం దన్నారు. లేటైన లేటెస్ట్ గా కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలన్నారు. ఇది మోడీ-బిజెపి ఘన తేఅని, చిలక పలుకులు పలకడం సిగ్గుచేటన్నారు. 11 ఏళ్లుగా కులగనన విషయంలో సాగదీస్తూ వచ్చిన బిజెపి అకస్మాత్తుగా జనాభా లెక్కలతో పాటే కులగణన చేపడతామనేలా జ్ఞానోదయం కలిగించిన ఆ భగవంతున్ని, రాహుల్ గాంధీకి, బిజెపిపార్టీ రుణపడి ఉండాలన్నారు. తదనంతరం జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం కూడా నిర్వహిస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందాం అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని అందుకే జై బాబు జై భీమ్ నినాదాలతో ఉద్యమిద్దామన్నారు.16 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి సలీం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వార్డ్ అధ్యక్షునిగా నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మడివాల్ అశోక్, ఉపాధ్యక్షులుగా దీపక్ కళ్యాణి, మిస్కిన్ శంకర్, కార్యదర్శులుగా వంశీ , జి.అశోక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా బసనోళ్ల లోకేష్. ప్రత్యేక ఆహ్వానితులుగా తుల్జారాం, హంసరాజ్, రామ్ రెడ్డి లను ఎన్నుకున్నారు.

# హజ్ యాత్రకు వెళ్తున్న డాక్టర్ కు సన్మానం

**ఆమనగల్లు,మే 02,మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణం నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న డాక్టర్ ముంతాజిర్ ని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మస్జిద్ ఇ అబ్దుల్ వహీద్ మహమ్మదీయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మస్జిద్ ఇ అబ్దుల్ వహీద్ మహమ్మదీయ మాస్జిద్ లో పూల మాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మక్కాలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అల్ హజ్ అబ్దుల్ ఖాధర్, లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాష, బడెసాజ్, మహబూబ్ అలి,సెక్రబరి, జహంగీర్ బ్యాటరీ,అయ్యాబ్, అబ్దుల్ రహమాన్,మఖ్యాద్ అలి, పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఆమనగల్లు,మే 02,మన సాక్షి:**

పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేఎస్ఆర్ సేవాదల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా జిల్లా అధ్యక్షుడు విజయ్ రాథోడ్లు తెలిపారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని గుర్రం గుట్ట కాలనీకి చెందిన పల్లె సత్యం కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఇరవై నాలుగు వేల రూపాయల చెక్కును స్థానిక నాయకులతో కలిసి లబ్ధి దారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఎండి ఫరీద్,శ్రీను నాయక్, కొండల్ రెడ్డి,కొండల్, పరమేష్,మహేష్, లు, పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :**



జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా జరగకుండా నారాయణపేట పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న ప్రదేశాలలో కొరియర్ షాప్ లలో, పాన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంతోష్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

# శిక్షను తప్పించుకొని తిరుగుతున్న జీవిత ఖైదీ..పట్టుకొన్న పోలీసులు

## వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

సూర్యాపేట,మే 02,మన సాక్షి:



పెరోల్‌పై వచ్చి, గత ఆరు సంవత్సరాలుగా అజ్ఞాతంలోకి వెళ్లి, శిక్షను తప్పించుకొని తిరుగుతున్న జీవిత ఖైదీని కోదాడ డివిజన్ పోలీసులుపట్టు కున్నట్లు జిల్లా ఎస్పీ నర్సింహా తెలిపారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎస్పీ వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా, కోదాడ పోలీస్ డివిజన్, మఠంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి, 31 సంఎ రాలు,, అను అతను 2012 సంవత్సరంలో, రాచకొండ (అప్పటి సైబరాబాద్) కమిషనరేట్ లోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యకిని దారుణంగా హత్య చేసిన కేసులో (క్రైం నంబర్ 427/2012) ప్రధాన నిందితుడిగా అరెస్టయ్యాడు. ఆ తదుపరి, 2015 లో రంగా రెడ్డి జిల్లా 3 వ అదనపు సెషన్స్ కోర్టు వారు విచారణ అనంతరం, సదరు తిరుపతికి జీవిత ఖైదు శిక్షను విధించటం జరిగింది. ఆ తర్వాత అట్టి శిక్షను అమలు చేసేందుకు, సదరు తిరుపతిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించటం జరిగింది.

అక్కడ జైల్లో సి క్లాస్ ఖైదీగా శిక్షను అనుభవిస్తున్న బొడ్డు తిరుపతి (శిక్షా ఖైదీ నంబర్ 4358) 2019 ఆగస్టు 17వ తేదీన ముప్పై రోజుల పెరోల్ పై విడుదల కావటం జరిగింది. పెరోల్ అనంతరం తిరిగి చర్లపల్లి జైలకు తిరిగిరాకుండా, కోర్టు విధించిన శిక్షను గౌరవించకుండా, సదరు బొడ్డు తిరుపతి, కావాలనే చట్టం నుండి గత ఆరు సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ పరారీలో ఉన్న ఘటనపై చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ నివేదిక ఆధారంగా, మట్టంపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 31/2024, సెక్షన్ 224 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేశారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న ఈ కేసు విషయంలో సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ ఆదేశాల మేరకు, కోదాడ డివిజన్ డీఎస్పీ ఎం. శ్రీధర్ రెడ్డి ఈ కేసు వివరాలను తిరిగి క్షుణ్ణ%శీ%గా పరిశీలించి, కొన్ని ఆధారాలను సేకరించి, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, ఐటీ విభాగానికి చెందిన ఆర్ఎస్ఐ రాజశేఖర్ సహకారంతో ఆధునిక డేటాబేస్‌లు, ట్రాకింగ్ సిస్టమ్లు, నిఘా పద్ధతులను వినియోగించి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు. చివరకు, గుంటూరు జిల్లాలో నిందితుడు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ బృందం, సీఐ చరమంద రాజు, ఎస్ఐ బాబు, కానిస్టేబుల్ 3139 ఎం. రామరావు, కానిస్టేబుల్ 3376 శంబయ్య తో కలిసి నిందితుడు బొడ్డు తిరుపతిని గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేశారు.

వివరణాత్మక విచారణలో, నిందితుడు సదరు బొడ్డు తిరుపతి, తన అసలైన గుర్తింపును పూర్తిగా మార్చుకుని, తన స్వగ్రామం కుటుంబ సభ్యుల నుండి పూర్తిగా సంబంధాలను ఆపివేసి, జీవిస్తున్నట్లు గుర్తించారు. అతను గుంటూరులోని ఓ హోటల్లో పని చేస్తూ, స్థానికంగా ఉండే ఓ మహిళను కూడా వివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డాడు. ఎటువంటి ఆధారాలను తన వద్ద ఉంచుకోకుండా, తన గతాన్ని పూర్తిగా రహస్యంగా ఉంచిన విధంగా జీవిస్తూ పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ప్రయత్నించాడు. సూర్యాపేట జిల్లా, కోదాడ డివిజన్ పోలీసులు చేసిన ప్రత్యేక కృషితో నిందితుడిని పట్టుకొన్న ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వృత్తి నైపుణ్యత, కృషి, పట్టుదల , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో ఒక ఉదాహరణగా నిలిచింది. బాగా పని చేసిన అధికారులకు ఎస్పి రివార్డ్ అందించారు.

# కళాభారతికి కేసీఆర్ పేరు తొలగించడంపై బీఆర్ఎస్ భారీ నిరసన



మిర్యాలగూడ, మన సాక్షి :

మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని కేసీ ఆర్ కళాభారతి పేరు మార్చడంతో శుక్రవారం మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో కళాభారతి వద్ద బైఠాయించి భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతి ని మన బారాస పాలన వచ్చే వరకు కనీసం 30 శాతం పనులు చేపట్టకుండా నిర్మించి అరకొర పనులు కూడా శిధిలావస్థకు వస్తే నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుంచి దీనిపై ధృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి మన ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి పూర్తిగా నిర్మాణం చేపట్టి 2023 అక్టోబర్ '2 న కేటీఆర్ మరియు అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి చే ప్రారంబించారన్నారు. ప్రభుత్వం మారిన తరువాత ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనులపై ధృష్టి పెట్టకుండా కూల్చుడు, పేర్లు మార్పు పై ఆలోచిస్తున్నారన్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది చేసే వారే నాయకులు, తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు. దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడ కు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్ని నిధులు క్యాన్సిల్ చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని చెప్పారు. కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో , మరేతర మార్గం ద్వారా ఉద్యోగం కల్పిస్తామని చెప్పారని, కానీ ఈ పాలకులు హడావిడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయాల నందు మెమోరాండం ఇచ్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మరలా యధావిధిగా పేరు అమర్చాలని కోరారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎండి. మోషీన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి. మాక్దూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎండి. ఇలియాస్ ఖాన్, చిర్ర మల్లయ్య యాదవ్, రాములు గౌడ్, కుర్రా చైతన్య, మహిళా విభాగం నాయకురాళ్ళు పెండ్యాల పద్మ, షెహనాజ్ బేగం, ధనమ్మ, ఉమా, ఎండి. షోయబ్, ఒగ్గు జానయ్య పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న మాజీ సైనికుడు..!



నాచారం,మే02,మన సాక్షి:

గుంటూరు జిల్లాలో ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అడిగొప్పుల గ్రామంలో వెలసిన నిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మ వారి ఆలయాన్నీ మాజీ సైనికుడు శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ సైనికుడు, కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ సంతోష్ రెడ్డి దర్శించుకుని లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం దేవాలయ కమిటీ అధ్వర్యంలో సంతోష్ రెడ్డి, మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసుకుల లోకేందర్ రెడ్డి లని శాలువాతో సత్కరించి దేవాలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు విజయ్ రెడ్డి, సునీల్, శ్రీధర్ జాదవ్, ఆరెళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఉడిపి మఠాధిపతి విశ్వ ప్రియా తీర్థులు



నారాయణపేట టౌన్,మే 02,మన సాక్షి :

జిల్లా కేంద్రం లోని పరిమళాపురంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఉడిపి అది మారు మఠాధితులు విశ్వప్రియ తీర్థులు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా విశ్వ ప్రియ తీర్థుల స్వామీజీని విద్వాన్ అనిల్ దేశాయి, ఆలయ అర్చకులు నరసింహ చారి, శేషులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఉడిపి అది మారు మఠాధితులు విశ్వప్రియ తీర్థులు భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రాఘవేంద్ర స్వామిని కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తూ కోరిన కోర్కెలు తీరుస్తున్నారన్నారు. ప్రతిఒక్కరు రాఘవేంద్ర స్వామిని కొలిచి మానవ జన్మను సార్థకం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి



శేరిలింగంపల్లి,మే 02,మన సాక్షి:

చందానగర్ సర్కిల్ 21లో టీఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చే 2 నెలల లోపు 3782 నూతన మహిళా సంఘటాలను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అందులో భాగంగా వార్డుల వారిగా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క మహిళ తమ వంతు బాధ్యతగా సంఘాలలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారు తమ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి నుంచి కొత్త పెన్షన్ల మంజూరుకు దరఖాస్తులు తీసుకోవడానికి ఆదేశించినందున అర్హులను దరఖాస్తులు సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సర్కిల్ డీసీ మాట్లాడుతూ కొత్త సంఘాల ఏర్పాటు జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు. కాలనీ సంఘాల అధ్యక్షులతో వార్డు కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులను చందానగర్ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని కూడా డీసీ మోహన్ రెడ్డి సూచించారు. సమావేశంలో ఎస్ఎల్ఎఫ్ ఓబీ మెంబర్లు, ఆర్పీలు, యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే 143 జిల్లా కార్యదర్శిగా రామ సాయి

నకిరేకల్,మే 02,మన సాక్షి:



తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు-143 జిల్లా కార్యదర్శిగా నకరేకల్ కు చెందిన సాక్షి రిపోర్టర్ వడ్లకొండ రామసాయి గౌడ్ ఎన్నికయ్యారు. నల్గొండ లోనే టీఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా కమిటీ కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా రామ సాయి గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. తన నియామా కానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుడగోని జయశంకర్ శంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పూజితారెడ్డి జవాబు పత్రాలు సమర్పించండి

హైదరాబాద్: పునర్మూల్యాంకనం కోరితే మార్కులు తగ్గిపోయాయని పిటిషనర్లు ఉదహరిస్తున్న గ్రూప్ 1 అభ్యర్థి పూజితారెడ్డి జవాబు పత్రాలను సమర్పించాలంటూ టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు మార్కుల జాబితాను ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నందున పూజితారెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. మూల్యాంకనంలో అవకతవకలపై విచారణ జరిపించాలంటూ దాఖలైన పిటిషన్‌లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు శుక్రవారం విచారణ చేపట్టారు. సర్టిఫికెట్‌ల పరిశీలన చేసుకోవచ్చుని, నియామక పత్రాలు జారీ చేయరాదంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయన్నారు. అంతకుముందు పిటిషనర్ల, టీజీపీఎస్సీ న్యాయవాదుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పిటిషనర్లు కావాలని కాలయాపన చేస్తున్నారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ ఇది కొన్ని వేల మంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అంశమని, వాదనల్లో చెప్పినవి చెప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా ఇలాంటి కేసుల్లో నిర్దిష్ట సమయం పెట్టుకుని తేల్చలేమని పేర్కొన్నారు. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపిస్తూ టీజీపీఎస్సీ పరీక్ష కేంద్రాల ఎంపిక, వాల్యుయేటర్ల నియామకం తదితర విషయాల్లో తప్పులు చేస్తూ వచ్చిందన్నారు. వాల్యుయేటర్లు ఎవరినీ తక్కువ చేయాలన్న ఉద్దేశం తమకు లేదని, ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్నారని టీజీపీఎస్సీ చెబుతున్న వ్యక్తి ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారని, అక్కడి నుంచి వేతనం పొందారని వివరించారు.

# స్వామి వార్ల బోధనలు మార్గదర్శకంగా ఉంటాయి



మిర్యాలగూడ,మే 02, మన సాక్షి:

సర్వ మానవాళికి శ్రీ జగద్గురు శంకరాచార్య, శ్రీ రామానుజ చార్య స్వామి వార్ల బోధనలు మార్గదర్శకంగా ఉంటాయని మిర్యాలగూడ అర్చక పురోహిత సమాఖ్య ముఖ్య సలహాదారులు పులి కృష్ణమూర్తి, కన్వీనర్ కుర్మేటి రాధాకృష్ణ శర్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివాలయంలో జరిగిన శ్రీ జగద్గురు శంకరాచార్య ,శ్రీ రామానుజ చార్య స్వామివార్ల జయంతోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి భారతదేశంలో ధర్మ ప్రతిష్టకు నడుంమిగించాలని వేద విజ్ఞానాన్ని పునర్జీవింప చేశారని చెప్పారు. శ్రీ రామానుజ చార్య స్వామివార్ల వైశిష్ట అద్వైత అద్వైతాన్ని ప్రాచుర్యంలో తెచ్చిన మహనీయుడని చెప్పారు. మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు, గాయత్రి జపములు, శ్రీ ఆదిశంకరాచార్య రామానుజాచార్య స్వామివార్లక అర్చనలు, వేదమంత్ర ఘోష, మంత్రపుష్యములు నైవేద్యము తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. వేద అభ్యాసం చేస్తున్న విద్యార్థులకు శాలువా శ్రీ గాయత్రి మాత చిత్ర పట బహూకరణలు చేశారు. టెన్త్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శాలువాలతో సన్మానము శ్రీ గాయత్రి మాత చిత్రపట బహూకరణలు, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జర్నలిజం రంగంలో విశేషంగా సేవలు అందిస్తున్న చిట్యాల వెంకటరమణ శర్మ అయిటి పాముల సుమన్, బోయినపల్లి రామకృష్ణారావు, చెన్నూరు రవికుమార్, చిట్యాల శ్రీనివాస్ శర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చక పురోహిత సమాఖ్య సభ్యులు దాములూరి పూర్ణయ్య శర్మ, తంగిరాల నాగేందర్ శర్మ, భైరవట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఉప్పల శంకర్ శర్మ, బారువాది మహేష్ శర్మ, బారువాది సతీష్ శర్మ, చెన్నూరు యశ్వంత్ శర్మ, ఎడవెల్లి అనంత కృష్ణ శర్మ, రామకృష్ణ శర్మ, ప్రఖ్యా శబరి శర్మ, గాదెభట్ల భరత్ కుమార్ శర్మ, వారణాసి సుబ్రమణ్యా శర్మ , అనుముల సురేందర్ శర్మ, పని కుమారాచార్యులు, వెల్లటూరి ఉమా శర్మ, కారంపూడి రాఘవాచార్యులు, లోకాచార్యులు, జయంతి చార్యులు, రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# 4న మిర్యాలగూడలో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ మ్యూజికల్ నైట్



మిర్యాలగూడ, మే 02, మన సాక్షి:

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ నెల 4న ( ఆదివారం ) బీ ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతి కార్యక్రమం మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు జరుగుతుంది. కాగా శుక్రవారం స్టేజి ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షణ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు గోదాల జానకి రామ్ రెడ్డి, మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షుడు సికిందర్ భాష తదితరులు పరిశిలించారు. సాయంత్రం 6 గంటలకు ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# రూ.1500 కోట్ల ప్రాజెక్ట్.. భారీగా కొలువులు..



**తెలంగాణ:** తెలంగాణలో బయోగ్యాస్ ప్లాంట్ల అభివృద్ధి కోసం రూ. 1,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. బయోవెస్ట్, స్పెచ్‌టెక్, ఏకోమాక్స్ ఎనర్జీ సంస్థలు ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ద్వారా అత్యాధునిక సాంకేతికతతో అధిక మొత్తంలో బయో మీథేన్ ఉత్పత్తి చేయడంతో పాటు.. కొన్ని వేల ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయి. ఈ ఇండో-దక్షిణాఫ్రికా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ఒప్పందంలో భాగంగా.. దక్షిణాఫ్రికాకు చెందిన స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను తెలంగాణకు చెందిన బయోవెస్ట్‌కు అందిస్తుంది.

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా వేగంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరంలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. మరికొన్ని సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతుండగా.. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న కొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ రోబోటిక్స్ సంస్థ హెచ్‌సీ రోబోటిక్స్ తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమైంది.

సెంటిలియన్ నెట్‌వర్క్స్‌కు చెందిన ఈ సంస్థ, రాష్ట్రంలో అదనంగా రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు.. ఇలీవల మరో మల్టీనేషనల్ కంపెనీ హైదరాబాద్‌లో రూ.227 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఆటోమేషన్ పరికరాలను తయారు చేసే జపాన్ దేశానికి చెందిన కంపెనీ ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా తమ ఉత్పత్తి కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. తాజాగా తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. దేశానికే ఆదర్శంగా నిలిచేందుకు సన్నద్ధమవుతోంది.

ఇందులో భాగంగా.. బయోగ్యాస్ ఉత్పత్తి రంగానికి ఊతమిచ్చేందుకు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా విప్లవాత్మకమైన సాంకేతికతను పరిచయం చేస్తూ.. ఏకంగా రూ. 1,500 కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి. ఈ మేరకు బయోవెస్ట్ హోల్డింగ్స్, స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ మరియు ఏకోమాక్స్ ఎనర్జీ సంస్థలు బయోగ్యాస్ రంగంలో ఒక నూతన శకానికి నాంది పలికేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపాయి.

ఈ ఇండో-దక్షిణాఫ్రికా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ఒప్పందంలో భాగంగా.. దక్షిణాఫ్రికాకు చెందిన స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను తెలంగాణకు చెందిన బయోవెస్ట్‌కు అందిస్తుంది. బయోవెస్ట్ తమ ప్రత్యేకమైన హర్బా మాడ్యులర్ డైజెషన్ టెక్నాలజీని స్పెచ్‌టెక్‌కు లైసెన్స్ ద్వారా అందిస్తుంది. ఈ హర్బా సాంకేతికత సాధారణ పద్ధతుల కంటే మూడు రెట్లు అధికంగా బయో మీథేన్‌ను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాకుండా.. ఈ సాంకేతికతను హైదరాబాద్‌లో ఉత్పత్తి చేసేందుకు కూడా బయోవెస్ట్ అనుమతులు మంజూరు చేయనుంది.

ఈ సందర్భంగా ఏకోమాక్స్ ఎనర్జీ సీఈఓ, ఎండీ ఎం. రిత్విక్ రావు మాట్లాడుతూ.. తెలంగాణను హరిత శక్తి కేంద్రంగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బయోగ్యాస్ ఆధారిత ఇంధన అవసరాల్లో స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, వేలాది ఉద్యోగాలను సృష్టించి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడమే తమ సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం యూరోప్ దేశాల నుండి గ్రీన్ ఫండ్స్.. డెవలప్‌మెంట్ బ్యాంకులనుండి పెట్టుబడులను సమీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ భాగస్వామ్యంపై దక్షిణాఫ్రికా రాయబారి హెచ్.ఈ. గిడియన్ స్పందించారు. ఇది కేవలం ఒక వ్యాపార ఒప్పందం మాత్రమే కాదని.. రెండు దేశాల ఉమ్మడి ఆవిష్కరణల ద్వారా బలమైన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకున్న ఒక ధైర్యవంతమైన చర్య అని ఆయన అభివర్ణించారు. హర్బా కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదని.. ఇది ఒక దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య టెక్నాలజీ సహకారానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ. 20కే కాంబీ టికెట్.. వారికి మాత్రమే అవకాశం..



**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) హైదరాబాద్ నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఒక వినూత్నమైన పథకాన్ని గురువారం.. మే 1వ తేదీన ప్రారంభించింది. 'మెట్రో కాంబి టికెట్' పేరుతో ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక టికెట్ ద్వారా.. నెలవారీ బస్సు పాస్ కలిగిన ప్రయాణికులు ఇకపై హైదరాబాద్ నగరం అంతటా నడిచే మెట్రో డీలక్స్ బస్సులలో కూడా ప్రయాణించవచ్చు.

ఈ కొత్త సౌకర్యం ప్రయాణికులకు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి మరింత అనువైన మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నెలవారీ పాస్ హోల్డర్లకు ఇది ఒక అప్‌గ్రేడ్ లాంటిది. వారు కేవలం స్వల్ప అదనపు రుసుము చెల్లించడం ద్వారా మెరుగైన సౌకర్యాలు కలిగిన మెట్రో డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చు. టీజీఎస్‌ఆర్టీసీ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. ఈ కాంబి టికెట్‌ను ప్రయాణికులు కోరినప్పుడు బస్సు కండక్టర్లు జారీ చేస్తారు. అంతేకాకుండా.. ఈ టికెట్ ఆ ప్రత్యేక ప్రయాణానికి మాత్రమే చెల్లుబాటు అవుతుంది. అంటే.. ప్రతిసారి మెట్రో డీలక్స్ బస్సులో ప్రయాణించాలనుకున్నప్పుడు, ప్రయాణికులు ఈ కాంబి టికెట్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు సాధారణ బస్సు పాస్ కలిగిన వారికి ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కేవలం రూ. 20 అదనంగా చెల్లించడం ద్వారా వారు మెట్రో డీలక్స్ బస్సులలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చని ఆయన అన్నారు. ఈ కాంబి టికెట్ ప్రయాణం ప్రారంభించినప్పటి నుండి చివరి స్టాప్ వరకు చెల్లుబాటు అవుతుందని కూడా ఆయన స్పష్టం చేశారు.

దీనివల్ల దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకుజజ ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సాధారణ బస్సులలో రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో మెట్రో డీలక్స్ బస్సులు వారికి మరింత సౌకర్యాన్ని అందిస్తాయి.

టీజీఎస్‌ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రయాణికుల నుండి మంచి స్పందన పొందుతోంది. తక్కువ ధరలో మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని.. మరిన్ని వినూత్నమైన ప్రయాణ పథకాలను ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రజలకు మరింత మెరుగైన.. సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే జూలై నాటికి అదనంగా 200 సరికొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ 200 బస్సుల్లో దాదాపు 150 బస్సులు అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు కావడం విశేషం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత సిటీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. చాలా బస్సులు ముఖ్యంగా రద్దీ సమయాల్లో కిక్కిరిసిపోతున్నాయి. ఈ అధిక రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని కల్పించేందుకు టీజీఎస్‌ఆర్టీసీ ఈ కొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా రెడీ..

**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో భాగంగా మూడు నెలల క్రితం రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి.. మొత్తం 70,122 ఇళ్లకు అనుమతులు మంజూరు చేశారు. వీటిలో 46,432 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయగా, ఇప్పటి వరకు 16,189 మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. పునాది దశ పూర్తి చేసుకున్న 2,341 మందికి మొదటి విడత చెల్లింపుగా రూ. లక్ష చొప్పున నిధులు విడు దలయ్యాయి. వీరంతా తమ ఇళ్ల నిర్మా ణాలను వేగంగా పూర్తి చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే.. ఈ వారంలో ప్రభుత్వం రెండో విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ.. అనేక ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయి. అంతేకాకుండా.. ఇంటి నిర్మాణం 600 చదరపు అడుగుల లోపే చేపట్టాలనే నిబంధన కొందరు లబ్ధిదారులను నిరుత్సాహపరుస్తోంది. దీనివల్ల ఇళ్లు మంజూరైనా కూడా నిర్మాణం ప్రారంభించడానికి వెనుకాడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో మేస్త్రీల కొరత తీవ్రంగా ఉండటంతో.. ఉన్న కొద్దిమంది మేస్త్రీలు కూడా ముందుగానే పెద్ద మొత్తంలో అడ్వాన్స్ డిమాండ్ చేస్తుండటంతో పేద లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

నిర్మాణ వ్యయం కూడా లబ్ధిదారులకు భారంగా మారుతోంది. మార్కెట్‌లో స్టీల్, సిమెంట్, కంకర వంటి వాటి



ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం ఈ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అనేక గ్రామాల్లో అధికారులు మరియు సిబ్బంది లబ్ధిదారులకు నమూనా ఇంటిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడం వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొలతల పేరుతో అధికారులు కొత్త నిబంధనలు విధిస్తున్నారని, దీనివల్ల బిల్లులు సకాలంలో వస్తాయో లేదో అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి, లబ్ధిదారుల సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు.

## వైష్ణవి నీ పట్టుదలకు హ్యాట్సాఫ్..
## ఒకేసారి 5 బ్యాంకు కొలువులు



**జగిత్యాల:** నేటి కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే మాటలు కాదు. అందునా బ్యాంక్ జాబ్ కొట్టడం అంత తేలిక కాదు. ఎందుకంటే.. ప్రస్తుత కాలంలో.. బ్యాంకు పరీక్షలు.. దాదాపు యూపీఎస్సీ ఎగ్జామ్స్ అంత కఠినంగా ఉంటున్నాయి. రెండుమూడేళ్ల పాటు పూర్తి ఏకాగ్రతతో చదివితే తప్ప బ్యాంకు పరీక్షల్లో విజయం సాధించడం కష్టం. కానీ కొందరు మాత్రం.. కృషి, పట్టువదలని దీక్షలతో కసిగా చదివి.. ఒకే సారి ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవుతు న్నారు. ఈ కోవకు చెందిన యువతి గురించే ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. ఒక్క బ్యాంక్ జాబ్ సాధించడం కోసమే ఏళ్లకు ఏళ్లు కష్టపడి చదువుతుంటే.. ఈ యువతి మాత్రం.. ఒకేసారి ఏకంగా 5 బ్యాంకు కొలువులు సాధించి.. ఔరా అనిపించింది. ఆమె సాధించిన విజయాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆమె సంకల్పానికి హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఇంతకు ఆ యువతి ఎవరు.. ఎంతటి దుర్లభమైన లక్ష్యం అయినా సరే.. ఏకాగ్రతతో కష్టపడితే విజయం సొంతమవు తుందని నిరూపించింది జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టే వైష్ణవి. కలలు కనడం కాదు.. వాటిని సాకారం చేసుకోవాలంటే ప్రణాళిక ముఖ్యమని.. సమయం వృథా చేయకుండా చదివితే మొదటి ప్రయత్నంలోనే బ్యాంకు జాబ్ సాధించవచ్చని నిరూపించింది. ఇటీవలే కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన వైష్ణవి.. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా...బ్యాంకింగ్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడం కోసం కోచింగ్ తీసుకుంది. కష్టపడి చదివి.. ఒకేసారి 5 బ్యాంకు కొలువులు సాధించింది.

రీజినల్ రూరల్ బ్యాంక్(ఆర్‌ఆర్‌బీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 5 పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించింది వైష్ణవి. ఏప్రిల్ రెండో వారంలో వెలువడిన ఫలితాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్పెషల్ ఆఫీసర్, కెనరా బ్యాంక్‌లో క్లర్క్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో క్లర్క్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషనరీ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగాలకు సెల్ట్ అయ్యింది. ప్రస్తుతం వైష్ణవి ఆర్మూరులో యూనియన్ బ్యాంక్‌లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరింది. పదో తరగతి వరకు జగిత్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిన వైష్ణవి.. ఇంటర్‌మీడియట్ కూడా జగిత్యాలలోని ఓ ప్రైవేటు కాలేజీలో పూర్తి చేసింది. ఆ తర్వాత కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. చిన్న వయసులోనే.. వైష్ణవి 5 బ్యాంకు కొలువులు సాధించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ప్రయాణంలో.. తల్లిదండ్రులు విజయలక్ష్మి, వీరేశం ప్రోత్సాహం మరవలేనిదని వైష్ణవి చెబుతోంది. ఇక గతంలో మంచిర్యాలకు చెందిన ఓ యువకుడు 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలిచాడు.

## ఈజీగా ఆస్థుల రిజిస్ట్రేషన్..
## పెరిగిన రిజిస్ట్రార్ కార్యాలయాలు..

**తెలంగాణ:** తెలంగాణాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందనను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మరిన్ని కార్యాలయాలకు విస్తరించాలని నిర్ణయించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ఈ నెల 7వ తేదీ నుండి రాష్ట్రంలోని మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వస్తుందని ప్రకటించారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమలు చేయగా.. ఏప్రిల్ 30వ తేదీ నాటికి ఆ కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయబడ్డాయని ఆయన వివరించారు. హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగంపై మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

రెండవ దశలో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయనున్న 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల జాబితాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ కార్యాలయాలు వివిధ జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. అవి: వరంగల్, మంచిర్యాల, షాద్‌నగర్, నర్సంపేట, గజ్వేల్, ఉప్పల్ (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), షేర్ లింగంపల్లి (రంగారెడ్డి జిల్లా), ఘట్‌కేసర్ (యాదాద్రి భువనగిరి జిల్లా), గద్వాల్ (జోగులాంబ గద్వాల్ జిల్లా), ఫరూక్ నగర్ (రంగారెడ్డి జిల్లా), మల్కాజ్‌గిరి (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), సిద్దిపేట పట్టణ గ్రామీణం, హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్, కల్వకుర్తి (నాగర్‌కర్నూల్ జిల్లా), వనస్థలిపురం (హైదరాబాద్), ఘన్‌పూర్ (జనగామ జిల్లా), పెద్దపల్లి (పెద్దపల్లి జిల్లా), మహేశ్వరం (రంగారెడ్డి జిల్లా), బీబీనగర్ (భువనగిరి జిల్లా), నారపల్లి (యాదాద్రి భువనగిరి జిల్లా), జనగాం (జనగామ జిల్లా), మేడ్చల్ (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), వనపర్తి (వనపర్తి జిల్లా), మరియు రంగారెడ్డి జిల్లాలోని మరొక కార్యాలయం. స్లాట్ బుకింగ్ విధానం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడం.. కార్యాలయాల్లో ఎక్కువసేపు వేచి ఉండే సమయాన్ని తగ్గించడం.

ఈ విధానం ద్వారా, పౌరులు తమకు అనుకూలమైన సమయాన్ని ముందుగానే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకో వచ్చు. దీనివల్ల కార్యాలయాల్లో రద్దీ తగ్గుతుంది. సిబ్బంది కూడా సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడానికి అవకాశం లభిస్తుంది. స్లాట్ బుకింగ్ విధానం అమలవుతున్న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుండి పోస్ట్ కార్డుల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించగా.. 94 శాతం మంది ఈ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.

ఈ విజయాన్ని సాధించిన అధికారులందరినీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

## రూ.కోటి వరకు లోన్.. 50 శాతం రాయితీ..

**తెలంగాణ:** కచ్చితమైన సమాచారం తెలియక చాలా మంది వాటిని ఉపయోగించుకోలేక నష్టపోతున్నారు. అలాంటి ఓ పథకం గురించి ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ.కోటి వరకు లోన్ ఇస్తుంది. అంతేకాక 50 శాతం రాయితీ కూడా అందిస్తుంది. అయితే చాలా మందికి ఈ పథకం గురించి పూర్తిగా తెలియదు. ఇంతకు ఈ పథకం ఏంటిది.. ఎవరు అర్హులు.. ఎలా అప్లై చేసుకోవాలి అనే వివరాలు..

జీవాల పెంపకం కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా రుణాలను అందిస్తోంది. ఎందుకంటే.. దేశంలో రోజు రోజుకు మాంసం వినియోగం పెరుగుతోంది. అయితే డిమాండ్‌కు సరిపడా మాంసం ఉత్పత్తి లేదు. దాంతో మాంసం ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జీవాలపెంపు కోసం రుణాలు మంజూరు చేస్తుంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) పథకం కింద కేంద్ర ప్రభుత్వం.. సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేస్తోంది.దీని ద్వారా గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, నాటుకోళ్లు, పందులు, పుంజుల పెంపకంతో పాటుగా పశు గ్రాసం, దాన పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 2021-22లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించారు. అయితే ఈ స్కీమ్ గురించి చాలామందికి పెద్దగా తెలియదు.. పైగా సరైన అవగాహన లేకపోవడంతో రుణాలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.దాంతో ఎంతో ప్రయోజనం కలిగి ఉన్న పథకం నిరూపయోగం అవుతోంది.

### యూనిట్ కు 50 శాతం సబ్సిడీ

ఎన్‌ఎల్‌ఎం పథకం కింద.. అర్హులైన వారికి రూ.15 లక్షల నుంచి రూ. కోటి వరకు రుణాలు ఇస్తున్నారు అధికారులు. సెలెక్ట్ చేసుకున్న యూనిట్ ఆధారంగా ఈ రుణం మొత్తంలో సుమారు 50 శాతం సబ్సిడీ లభిస్తోంది. దరఖాస్తుదారుడి ఫొటో, అడ్రస్, ఆధార్ కార్డు, బ్యాంకు స్టేట్మెంట్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. చాలా కాలంగా ఈ పథకం నిరూపయోగంగా ఉండటంతో.. తాజాగా అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌ఎల్‌ఎం స్కీంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ అధికారి మాట్లాడుతూ.. పశుసంతతిపై మార్కెట్లో దుష్ప్రచారం పెరిగిపోవడం వల్ల లబ్ధిదారులు ఆశించిన స్థాయిలో ఈ పథకం మీద ఆసక్తి చూపడం లేదు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేసి చైతన్య పరుస్తున్నాం. ప్రతి యూనిట్ మీద అభ్యర్థులకు 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ స్కీంని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బస్సు ఎక్కుతూ కిందపడ్డా..
# ఆపని డ్రైవర్..

**10 కి.మీ. ఛేజ్ చేసి నిలదీసిన మహిళ**

**తెలంగాణ:** మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో గొడవలు ఎక్కువయ్యాయి. టిక్కెట్టు డబ్బులు ఇవ్వలేదని, తను ఆపుకున్న సీట్లో ఇంకెవరో కూర్చొన్నారని, బస్సు ఆపలేదని, చేయి తాకిందని, కాలు తాకిందని, తోసుకుంటూ వెళ్లారని తరచుగా ఇలాంటి గొడవలు కనిపిస్తుంటాయి. అయితే ఇలాంటి ఘటనే హైదరాబాద్ ఉప్పల్‌లో జరిగింది. తాను కింద పడినా, తన పిల్లలు ఎక్కే వరకు బస్సు ఆపలేదని 10 కిలో మీటర్లు వెంబడించింది ఓ మహిళ. కండక్టర్, డ్రైవర్‌ను నిలదీసింది.

బస్సులో జరిగే గొడవలు సాధారణంగా చూస్తుంటాం. ఎక్కువగా ప్రయాణికుల మధ్య సీట్ల కోసం కొట్లాటలు జరుగుతాయి. చిల్లర డబ్బుల విషయంలో అప్పుడప్పుడూ కండక్టర్‌తో కూడా పంచాయితీ పెట్టుకుంటారు. ఎక్కేందుకో, దిగాల్సిన చోట బస్సు ఆపలేదని డ్రైవర్‌తో కూడా ప్రయాణికులు వాగ్వాదానికి దిగడం చూస్తూనే ఉంటం. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత మహిళలు కనిపిస్తే డ్రైవర్లు కూడా ఆపకుండానే వెళ్తున్నారు. హైదరాబాద్ ఉప్పల్‌లో ఓ మహిళ బస్సు ఎక్కేందుకు ప్రయత్నించగా.. ఎక్కే వరకు ఆపలేదని గొడవకు దిగింది. కానీ అలా ఇలా కాదు.. ఏకంగా 10 కిలో మీటర్లు బస్సును వెంబడించి మరీ గొడవకు దిగింది.

ఉప్పల్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రతి రోజు బస్సు ఎక్కుతుందంట. ఎప్పటి లాగా ఈ రోజు కూడా తన పిల్లలతో కలిసి బస్సు ఎక్కేందుకు వచ్చిందట. దాదాపుగా ఫుల్ రష్‌గా ఉండే ఆర్టీసీ బస్సులో ఎక్కేవారు ఎక్కుతుంటారు. దిగేవారు దిగుతుంటారు. ఎవరికేం ఇబ్బంది అయితుందో అని ఆలోచించేంత టైం ఎవరికీ ఉండదు. అలానే ఆ బస్సులో కూడా జరిగిందట. ఆ రద్దీలో ఎలాగోలా ఆ మహిళ బస్సెక్కిదంట. కానీ పిల్లలు మాత్రం కిందనే ఉండిపోయారంట. తన పిల్లలు ఎక్కేవరకు ఆపమని అడిగినా.. డ్రైవర్ ఆపలేదట. పైగా తాను దిగిపోతానని చెప్పినా కూడా దిగేవరకు ఆపలేదట. దీంతో రన్నింగ్‌లోని మహిళ కిందకు దిగేసిందట.

తన పిల్లలు బస్సెక్కలేదని కిందకు దిగిన ఆ మహిళకు. కండక్టర్, డ్రైవర్‌పై కోపమొచ్చింది. అంతటితో ఆగలేదు. ఏకంగా 10 కిలో మీటర్లు వరకు బస్సును వెంబడించింది. తనకు జరిగిన ఇబ్బందిపై కండక్టర్, డ్రైవర్‌ను కడిగిపారేసింది. తాను కిందపడి గాయాలైతే ఎవరు దిక్కని ఆవేదన వ్యక్తం చేసింది. అందరూ దిగి, కింద ఉన్నవాళ్లు బస్సెక్కేవరకు చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవరదేనని హితవు పలికింది.

కండక్టర్, డ్రైవర్ మాత్రం ఆ మహిళదే తప్పు అని చెప్తున్నారు. బస్సు కదిలిన తర్వాత కిందకు దిగిందంటున్నారు. పైగా మా మీదనే కోప్పడుతోందని తెలిపారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రతి స్టాప్‌లో ఎంతో మంది ఎక్కుతుంటారు, దిగుతుంటారు.. అందరినీ తాము గమనించాలంటే సాధ్యం కాదంటున్నారు.

టీడీఎస్‌ఆర్టీసీ కొత్తగా మెట్రో కాంబి టికెట్‌ను ప్రవేశపెట్టింది. సాధారణ బస్సు టికెట్ లేదా నెలవారీ పాస్ ఉన్నవారు రూ.20 అదనంగా చెల్లించి మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే సౌలభ్యాన్ని తీసుకువచ్చింది.

## దరఖాస్తులు ఆహ్వానం..
# మే 24 చివరి తేదీ...

**తెలంగాణ:** తెలంగాణ దేవాదాయ శాఖ దూపదీప నైవేద్య పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హత కలిగిన దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఎంపికైన ఆలయాలకు నెలకు రూ. 4,000, అర్చకులకు రూ. 6,000 వేతనం చెల్లిస్తారు. కనీసం 15 ఏళ్ల నాటి ఆలయాలు ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భారతదేశం ఆధ్యాత్మికతకు, భక్తికి నిలయం. ఎన్నో పురాతన దేవాలయాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నాయి. అయితే.. కాలక్రమంలో సరైన పోషణ లేక, ఆదాయం లేక అనేక చిన్న దేవాలయాలు వెలుగు కోల్పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ఇలాంటి ఆలయాలు కేవలం ప్రార్థనా మందిరాలు మాత్రమే కాకుండా, ఆయా గ్రామాలకు సాంస్కృతిక కేంద్రాలుగా కూడా విలసిల్లుతుంటాయి. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన దేవాలయాలకు చేయూతని చ్చేందుకు ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించింది అదే 'ధూప దీప నైవేద్య పథకం'.

ఈ పథకం ద్వారా నిధులు సమకూర్చేందుకు అర్హులైన ఆలయాల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పథకం కింద ఎంపికైన దేవాలయాలకు నెలకు రూ. 4,000 ఆర్థిక సహాయం, అలాగే ఆ ఆలయ అర్చకులకు నెలకు రూ. 6,000 వేతనం దేవాదాయ శాఖ ద్వారా నేరుగా చెల్లించబడుతుంది.


ఈ విషయాన్ని దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకటరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఆర్థిక సహాయం పొందడానికి అర్హత కలిగిన ఆలయాలు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా.. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే ఆలయం కనీసం 15 సంవత్సరాల క్రితం నిర్మించబడి ఉండాలని నిబంధన విధించారు.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాలు సరైన ఆదాయం లేక పూజలు నిర్వహించడానికి, అర్చకులకు వేతనాలు ఇవ్వడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఈ దూపదీప నైవేద్య పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన దేవాలయాలకు కొంత ఆర్థిక భరోసా లభిస్తుంది. తద్వారా ఆయా గ్రామాల్లో దేవాలయాల నిర్వహణ సక్రమంగా జరిగి.. సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయి. అంతేకాకుండా.. అర్చకులకు కొంతైనా వేతనం అందుతుండటంతో వారి జీవనోపాధికి కూడా తోడ్పడుతుంది.

ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదు.. ఇది గ్రామీణ సంస్కృతిని, ఆధ్యాత్మికతను పరిరక్షించే ఒక ప్రయత్నం. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు కొనసాగాలంటే దేవాలయాలు సక్రమంగా నిర్వహించబడాలి. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ తీసుకున్న ఈ చర్య ఎంతోమందికి ఊరటనిచ్చే విషయం. అర్హులైన దేవాలయాల నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వం కోరుతోంది.




# పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను: వెంకటేశ్



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు.

"రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.

# నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ నేర్చుకున్నా

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. "రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నాను. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీన్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తాను" అని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు.





# రజనీకాంత్ 'జైలర్2'లో బాలకృష్ణ?

రజనీకాంత్, బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారా? అంటే కోలీవుడ్ వర్గాలు అవుననే అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2'. ఇటీవల ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్.

# శర్వానంద్.. కొత్త సినిమా టైటిల్ 'భోగి'



శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుపుతూ ఓ వీడియోను పంచుకుంది. దీన్ని షేర్ చేసిన సంపత్ నంది.. "ప్రతి రక్తపు చుక్కకు ఒక కారణం ఉంటుంది. ప్రతి పండగకు ఓ ప్రయోజనం ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్ నటించనున్నారు. దీని షూటింగ్ కూడా ప్రారంభమైదని మూవీ టీమ్ వెల్లడించింది.

# అజిత్‌కు గాయం.. ఆస్పత్రిలో చేరిక



ప్రముఖ నటుడు అజిత్ చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలికి స్వల్ప గాయమైందని, ప్రమాదమేమీ లేదని వైద్యులు వెల్లడించినట్టు నటుడి టీమ్ జాతీయ మీడియాకు తెలిపింది. సాయంత్రం డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అజిత్ ఆరోగ్యంపై ఆందోళన వద్దని అభిమానులకు సూచించింది. పద్మభూషణ్ అవార్డు స్వీకరణ అనంతరం అజిత్ కుటుంబం దిల్లీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు మంగళవారం రాత్రి చేరుకుంది. ఆ సమయంలోనే భారీ సంఖ్యలో అభిమానులు నటుడివైపు దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలోనే అజిత్ కాలికి స్వల్ప గాయమైనట్టు టీమ్ వివరించింది.

# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు.. మౌనీరాయ్

ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు.

"నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు.

ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.